# మతిమరుపు రామేశం

యస్వీ కృష్ణ



‘ఒరేయ్ రావుడూ.... రావేశం...! నాయనా.... రామేశం..."

తలకు రాసుకోవడానికి కొబ్బరి నూనె సీసా అందుకోబోతున్న రామేశం ఒక్క క్షణం కంగారుపడి వెనక్కి తిరిగి అరిచాడు గట్టిగా -

"ఏమిటే...?"

"కడుపులో ఒకటే మంటగా ఉందిరా. నువ్వు సాయంత్రం బడి నుంచి వచ్చేటప్పుడు నాకో మందు బిళ్ళ తెచ్చిపెడ్తావూ?" లోపల్నుంచి దీర్ఘం తీస్తూ అడిగింది బామ్మ.

"ఆఁ.... అలాగే లేవే....!" కడుపులో మంటకి ఏ బిళ్ళ పనిచేస్తుందా... అని గుర్తు తెచ్చుకోవడానికి ప్రయత్నిస్తూ.... మొటిమలు పోవడానికి తన చెల్లెలు తెచ్చి పెట్టుకున్న వేప నూనె తీసుకొని తలకి గబగబా రాసుకున్నాడు.

అంతలో.... "నాన్నా... నాన్నా!" అంటూ అతని ఇద్దరు పిల్లలు మున్నీ, బంటి పరిగెత్తుకుంటూ వచ్చి అతడి కాళ్ళని చుట్టి, గిర్రున తిరగడంతో ఆ ఊపుకి రామేశం బ్యాలెన్స్ తప్పి దభీమని కిందపడ్డాడు.

"ఒరే.... నడుం విరగ్గొట్టారు కదరా...." అంటూ మూలుగుతూ వెన్ను నరాలు సరి చేసుకుంటూండగా -

"నాన్నా! మరే.... నాకో బెలూన్ కొనుక్కు రావా?" బంటిగాడు గారంగా అడిగాడు.

"తేక ఛస్తానా? ఏమేవ్.... స్నానానికి నీళ్ళు కాగాయా, లేదా?" భార్యని కేకేసాడు.

వంటింట్లో ఉన్న సీతామాలక్ష్మి అతడి కేకకి ఉలిక్కిపడి గ్యాస్ స్టౌ మీదున్న రెండు గిన్నెల్లో ఒకదాంట్లో ఉడికే కూరలో వేయబోయిన ఉప్పు రెండవ గిన్నెలో మరుగుతున్న 'టీ'లో వేసేసింది.

గబగబా కొంగు బొడ్లో దోపుకుంటూ చరచరా ఇవతలికొచ్చి "ఎందుకలా అరుస్తారు? బాత్‌రూమ్‌లో పెట్టి ఎంతసేపయింది? ఆ సంగతి మీకు చెప్పి రెండు గంటలయింది..." అంటూ దండకం మొదలెట్టింది.

అప్పటికే రామేశం లేచి బాత్‌రూమ్‌లోకి దూ(పా)రిపోయాడు.

**ఆయావా— తారాస్థాయిలో** కొనసాగుతున్న **ఆమె గొంతు బాత్‌రూమ్‌కి** కూడా వినబడే సరికి **రామేశం గుండెల్లో** గుబులు పుట్టింది.

కంగారుగా గూట్లో ఉన్న బట్టల సబ్బుతో గబగబా ఒళ్ళు రుద్దుకున్నాడు.

అతడి కళ్ళ ముందు అకస్మాత్తుగా హెడ్మాస్టర్ ఉగ్ర రూపం దర్శనమిచ్చింది.

"పబ్లిక్ మీటింగ్ కొచ్చే మినిస్టర్ లెవెల్లో నువ్విలా స్కూల్‌కి రోజూ లేట్‌గా వస్తే ఇక ఊర్కునేది లేదు. స్టూడెంట్స్ చేతే నీకు గోడ కుర్చీ వేయిస్తాను జాగ్రత్త!" అంటూ హిందీ సినిమాల్లోని 'అమ్రీష్ పురి'లా అంతకు ముందురోజే హెడ్మాస్టరిచ్చిన ఆఖరి వార్నింగ్ చెవుల్లో ఒక్కసారిగా గింగురుమంది.

గుండె గతుక్కుమంది రామేశానికి.

వెంటనే లుంగీతో ఒళ్ళు బరబరా తుడుచుకొని, నడుం చుట్టూ టవల్ కట్టుకొని బయటికొచ్చాడు.

అద్దం ముందు నిల్చొని ముఖానికి పౌడర్ రాసుకుంటూ వాల్ క్లాక్ వంక చూసాడు. తొమ్మిది కావడానికింకా సరిగ్గా ఐదు నిమిషాలుంది.

వెంటనే.... టైర్లరిగిపోయి, చైన్ లూజయిపోయిన తన సైకిల్ గుర్తొచ్చింది.

దాన్ని గాడిదలా నడిపించుకుంటూ వెళ్ళేసరికి ఎంతలేదన్నా అరగంట పడ్తుందన్న నగ్నసత్యం అతడ్ని మరింత తొందరపెట్టింది.

వెంటనే పెన్నూ, కళ్ళజోడూ అందుకొని అలాగే బయటికొచ్చాడు.

ఇంటి ముందు గోళీ కాయలాడ్తున్న పిల్లలు కొందరు నడుముకి టవల్ చుట్టుకొని వచ్చిన అతన్ని చూసి ఘొల్లుమన్నారు.

చప్పున తనవంక ఓసారి చూసుకొని ఉలిక్కిపడి లోపలికి పరిగెత్తాడు.

"ఒరే రామేశం...." అంటూ తండ్రి.

"ఏమండోయ్... ఇదిగో, మిమ్మల్నే...." అంటూ భార్య పిలుస్తున్నా వాళ్ళకంటే ముందు హెడ్మాస్టరూ, స్టూడెంట్సూ.... ఆ వెంటనే 'గోడ కుర్చీ' గుర్తొచ్చి గబగబా బట్టలేసుకొని, సైకిల్‌ని చంకనెత్తుకొని వడివడిగా వెళ్ళిపోయాడు.

అసలు విషయమేమిటంటే.... రామేశం ఓ మతిమరుపు శాల్తీ! ఒక ప్రైవేట్ స్కూల్‌లో టీచర్‌గా జీవితం సాగించే అతడికి కంగారు కాస్త జాస్తి. దాంతో ఒకపని చేయబోయి మరోపని చేయడం అతడికి పరిపాటైపోయింది.

తన మతిమరుపు మూలంగా చుట్టు పక్కల వారి మతులు కూడా పోగొట్టడం వల్ల వాళ్ళకి తిక్కరేగి అప్పుడప్పుడు అతడిపై తిట్ల వర్షం కురిపించడమో....."ఛ... ఈ మనిషింతేలే....!" అని పట్టించుకోక పోవడమో చేస్తుంటారు.

తనకి 'మతి మరుపు' అని ఎవరైనా అన్నారంటే రామేశం అస్సలొప్పుకోడు. సరికదా... ఒకరేదైనా పని చెబితే మరొకరు చెప్పిన పని గుర్తొస్తుందతడికి. ఒకరి దగ్గరున్నప్పుడు మరొకరి బెదిరింపులో లేక వారు చెప్పిన పనులో గుర్తొచ్చి నానా హైరానా పడిపోతుంటాడు. ఆ కంగారులో తనేం చేస్తున్నదీ అతడికి తెలియదు.

పైగా... తీరిక దొరికినప్పుడల్లా చలం, శ్రీశ్రీ, కృష్ణ శాస్త్రి లాంటి సాహితీ వేత్తల పుస్తకాలన్నీ నరనరాన జీర్ణించుకుపోయేలా చదివేస్తూ 'స్వీయానుభవాలే జీవిత సత్యా'లనే నమ్మకానికి వచ్చేసాడు. అందుకే స్టూడెంట్స్ ఎగ్జామ్స్ పేపర్లలో వ్రాసే ఆన్సర్లని కూడా తన స్వంత పాండి(పై)త్యంతో ఆలోచించి, విశ్లేషించి మరీ మార్కులేస్తుంటాడు.

అది చూసి హెడ్మాస్టర్ అచ్చు 'అమ్రీష్ పురి'లా ఫైరయిపోయి నానా తిట్లూ తిడుతుంటాడు.

ఒకసారి మూడో క్లాసు స్టూడెంటొకడు "నదులన్నీ పోయి 'బంగాళా దుంప'లో కలుస్తా"యని వ్రాసాడు.

అది చదివి మహాతత్వవేత్తలా 'జిడ్డు కృష్ణమూర్తి' లెవెల్లో గడ్డానికి వేలు ఆనించి ఫోజు పెట్టి మరీ ఆలోచించాడు.

మొదట.... 'అసలు బంగాళా దుంప ఎలా చేస్తారా....?' అని ప్రశ్నించుకున్నాడు.

ముందు వాటిని నీళ్ళల్లో ఉడికిస్తేనే కదా ఆ నీళ్ళన్నీ బంగాళా దుంపల్లోకి వెళ్ళి, అవి మెత్తబడి కూరగా మారేది! అదే విధంగా నదుల్లోని నీళ్ళన్నీ 'బంగాళాఖాతం'లో కలుస్తాయన్నమాట! కాబట్టి వాడు వ్రాసింది కరెక్టేననిపించింది రామేశానికి.


"ఆహా..... **ఎంత సింబాలిక్‌గా** ఆన్సర్ వ్రాసాడు వీడు? మూడో క్లాసులోనే ఈ పిల్లాడు ఇంత సింబాలిక్‌గా **ఆలోచించగలిగాడంటే....** భవిష్యత్‌లో వీడు **'అమర్త్యసేన్' అంతటి గొప్ప** వాడవుతాడు." అంటూ మనసులోనే మెచ్చుకుంటూ వాడు రాసింది కరెక్టేనని రైట్ కొట్టి ఫుల్ మార్కు వేసేసాడు.

మరో అమ్మాయి 'తల్లిని మించిన డాష్ (-) లేదు' అనే బిట్‌లో డాష్ ఉన్నచోట 'దయ్యం' అని రాసింది. అది చదివి ఆ పిల్ల మీద బోల్డు జాలిపడ్డాడు రామేశం. చిన్న వయస్సులోనే వయసుకి మించిన 'సామాజిక స్పృహ' ఉన్న ఆ అమ్మాయి భవిష్యత్‌లో తనలాంటి గొప్ప వ్యక్తి అవుతుందని ముందుగానే ఊహించి ఆ అమ్మాయి తన స్టూడెంట్ అయినందుకు గర్వంతో మెడ విరుచుకున్నాడు.

మరో విద్యార్థిని 'ఏకాకి' అనే పదానికి అర్థం రాయమంటే 'ఒకేకాకి' (ఏక్ + కాకి) అని రాసాడు. అది చదవగానే అదేదో తెలుగు టీ.వీ. ఛానెల్‌లో 'అంత్యాక్షరి' ప్రోగ్రాంలో పాల్గొన్నవారు పరమ దరిద్రంగా పాడే పాటలకి తనే జడ్జిమెంట్ ఇచ్చినంత సంబరంగా 'వహ్వా...' అని ఆ స్టూడెంట్‌ని మనసులోనే భయంకరంగా మెచ్చుకున్నాడు.

ఒకసారి క్లాసులో తెలుగు పాఠం చెబుతూ పదాలు సరిగ్గా పలకడం రాని ఒక విద్యార్థిని సంస్కరించాలనే బృహత్తర ఆశయంతో వాడ్ని లేపి 'సజ్జనుడు' అని పలకమన్నాడు.

**(35వ పేజీ చూడండి)**



**మతిమరుపు రామేశం**

**(19వ పేజీ తరువాయి)**

**చెప్పే వాడు చెప్పాడు విని నవ్వాడు. ఆ మాట కాస్తా అప్పుడే ఆ క్లాస్ రూం పక్కగా నడుచుకుంటూ వెళ్తున్న హెడ్మాస్టర్ చెవిలోకి జోరీగలా దూరిపోయింది.**

**అంతే...!** వెంటనే ఆయన రామేశాన్ని తన రూమ్‌కి పిలిపించుకొని "నువ్వు డైరెక్టుగా తిట్టలేక స్టూడెంట్స్ చేత నన్ను తిట్టిస్తున్నావా?" అంటూ భీషణ దూషణాలతో రామేశానికి తలంటుపోసాడు.

దాంతో రామేశం మతిమరుపు మరింత ముదిరిపోయింది. మనిషి బొత్తిగా మారిపోయాడు. రోజు రోజుకీ జీవితం మీద విరక్తి పుట్టేలా చేస్తున్న హెడ్మాస్టర్ మాటలూ, హుంకరింపులూ గుర్తొచ్చినప్పుడల్లా అతడి గుండె జారి బేజారైపోసాగాడు.

ఆ రోజు క్లాస్ రూమ్‌లో ఉన్నట్టుండి హెడ్మాస్టర్ గుర్తొచ్చేసరికి మనసంతా వైరాగ్యంతో నిండిపోయింది. విరక్తిగా చేతిలోని సిగరెట్ తీసి నోట్లో పెట్టుకొని దమ్ము లాగాడు.

క్షణం తర్వాత ఏదో అనుమానం వచ్చి ఒకసారి తలెత్తి చూసాడు.

అప్పటిదాకా సెషన్స్ జరుగుతున్న 'అసెంబ్లీ హాల్'లా గందరగోళంగా ఉన్న క్లాస్ రూమ్ ఒక్కసారిగా చాలా 'కామ్'గా అయిపోయింది.

అంతేకాదు.... పిల్లలంతా కళ్ళూ, నోళ్ళూ తెరుచుకొని అతని వైపే అయోమయంగా చూస్తున్నారు. అనుమానంగా ఓసారి తనవైపు చూసుకున్న రామేశానికి అసలు విషయం అర్థమైంది తన నోట్లో ఉన్నది సిగరెట్ కాదనీ, చాక్ పీస్ అనీ!

చప్పున దాన్ని కిందపడేసి కాలిచెప్పుతో నలిపేసాడు. హెడ్మాస్టర్ వస్తున్నాడేమోనని అటూ, ఇటూ దిక్కులు చూసి సీరియస్‌గా పాఠంలోకి దిగిపోయాడు.

స్కూలయిపోగానే ఇంటికి బయల్దేరుతూ దార్లో కన్పించిన మెడికల్ షాప్‌లోకి నడిచాడు.

అక్కడ 'తనక్కావలసింది' కొనుక్కొని ఇంటివైపు సైకిల్ తిప్పాడు.

ఇంట్లోకి అడుగు పెట్టగానే ముందు గదిలో పడక్కుర్చీలో కూర్చొని వున్న వ్యక్తిని చూసి ముఖం చిట్లించాడు. తను ఇంట్లోకి వచ్చాక కూడా లేచి నిలబడి పలకరించకుండా, ఏమీ పట్టనట్లు అతడలాగే దర్జాగా కూర్చోవడం చూసి "ఎవరయ్యా నువ్వు?" అనడిగాడు చిరాగ్గా.

గుడ్లురిమి చూసాడాయన. "నేనెవరో నీకు తెలీదా?" అన్నాడా వ్యక్తి కోపంగా.

అతడి గొంతులోని తీవ్రతకి బెదిరిపోతూ గబగబా లోపలికెళ్ళాడు రామేశం.

"ఏరా రావుడూ..... మందు బిళ్ళ తెచ్చావా?" అతడ్ని చూడగానే అడిగింది బామ్మ.

"ఆఁ..... ఇదిగోనే....!" అంటూ జేబులోంచి తీసిచ్చాడు.

అది తీసుకుని అటూ ఇటూ తిరగేసి చూసి అయోమయంగా అడిగిందావిడ -

"ఒరేయ్.... ఏవిట్రా ఇది? బిళ్ళలా లేదే?"

అది పట్టించుకోలేదు రామేశం. "బామ్మా.... ముందు గదిలో ఆ పడక్కుర్చీలో కూర్చున్న ఆయనెవరే? మన బంధువా?" అనడిగాడు.

కళ్ళు పత్తికాయల్లా చేసుకొని చూస్తూ "అలా అడుగుతావేమిట్రా?" అంది.

'ఎవరబ్బా ఆయన?' అనుకుంటూ వేళ్ళతో మోకాళ్ళు గోక్కుంటూ ఆలోచించాడు రామేశం. అయినా గుర్తు రాలేదు.

'ఎక్కడో చూసినట్టుంది కానీ, గుర్తు రావడం లేదు. నన్ను చూసి కూడా అంత దర్జాగా కూర్చునే ఉన్నాడంటే చాలా దగ్గరిబంధువే అయ్యుంటాడు. లేకపోతే అంత ధీమాగా నన్ను గదమాయించలేడు. ఎవరి తరపు బంధువాయన? నా తరపు నుంచా...



**ఆనందం**

*"ఇంకా నన్ను సెక్సీగా చూస్తున్నారంటే ఒక్కోసారి చిరాకు కలిగినా ఒక్కొక్కసారి భలే సరదాగా ఉంటుంది. పెళ్ళయి మొగుడితో హాయిగా సంసారం చేసుకుంటున్న దాన్ని నేను సెక్సీగా ఏమిటి? ఓ.కె. ఎవరి పిచ్చి వారి కానందం!" అంటోంది కాజోల్ (అజయ్‌కి ఆనందం కాదుగా!)*

లేక నా పెళ్ళాం సీతామాలక్ష్మి తరపువాడా?" అనుకుంటూ "...ఎవరబ్బా?" అన్నాడు స్వగతంగా.

ఇంతలో పిల్లలు బిలబిలమంటూ పరిగెత్తుకొచ్చారు.... "నాన్నా, బెలూనేదీ?" అంటూ.

రామేశం ఆలోచనల్లోంచి తేరుకునే లోగా అక్కడే వున్న బామ్మ చేతిలో కన్పించిన దాన్ని చూడగానే ఆనందంతో గబుక్కున లాక్కుని ఉత్సాహంగా గంతులేస్తూ పరిగెడుతూ పోయి దాన్ని 'ఉఫ్..... ఉఫ్...' మని ఊదసాగారు.

గుర్తురాని ఆ వ్యక్తి గురించిన ఆలోచనల్తో పరధ్యానంగా చూస్తున్న రామేశం కనుగుడ్లు ఉన్నట్టుండి ముందుకి పొడుచుకొని వచ్చాయి.

బంటిగాడు ఊదడంతో ఉబ్బిన ఆ బెలూన్ వంక చూసి కెవ్వున అరవబోయాడు.

"ఒరే.... అదిటివ్వండిరా...!" అంటూ పిల్లల వెంటబడ్డాడు.

పిల్లలకి అదేంటో తెలీక, తండ్రి అలా వెంటబడటంతో అదో ఆటగా భావించి అతడికి దొరక్కుండా ముందు గదిలోకి పరిగెత్తారు.

వాళ్ళని పట్టుకోవాలని పరిగెత్తడంలో రామేశానికి పడక్కుర్చీలో కూర్చున్న వ్యక్తి కాళ్ళు అడ్డం తగిలాయి.

అంతే....!

"చచ్చాన్రా దేవుడోయ్....." అనరుస్తూ అమాంతంగా బోర్లాపడి పోయాడు రామేశం.

నిమిషం తర్వాత తేరుకొని, అతి కష్టమ్మీద లేచి నిలబడి.... పడక్కుర్చీలోని వ్యక్తి వంక కోపంగా చూస్తూ.... "ఏంవయ్యా.... నీకు బుద్ధుందా? మా ఇంటికొచ్చి ఇలా నట్టింట్లో దర్జాగా కూర్చోవడమే కాక.... నా కాళ్ళకే అడ్డు తగుల్తావా? అసలెవర్నువ్వు? ఏం కావాల్నీకు?' అనరిచాడు.

దాంతో ఆ వ్యక్తి లేచి నిలబడ్డాడు. రామేశాన్ని నమిలి మింగేసేట్టు కోపంగా చూస్తూ....

"నీ మతిమరుపు బుర్రకి మంట బెట్ట.... నన్నే గుర్తు పట్టలేదట్రా నువ్వు? తండ్రినే పట్టుకొని నువ్వెవరని అడుగుతావా అంట్ల వెధవ! అవునూ.... బామ్మ మందు బిళ్ళ తెమ్మంటే, పిల్లలు బెలూన్ తీసుకురమ్మని చెబితే నువ్వు తెచ్చిందేంట్రా ముదనష్టపు...."

.... అంటూ ఆయన ఇంకేమేం తిడుతూ అన్నాడో కానీ... రామేశానికి మాత్రం మెదడు మొద్దుబారి, కళ్ళు గిర్రున తిరిగి, చెవులు కూడా పనిచేయడం మానేసరికి ఆ తర్వాత తండ్రి అంటున్న మాటలేవీ అతడికి విన్పించలేదు.

❋